నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

ఆదివారం | జనవరి 19, 2025 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కేతపల్లి

మండలంలోని ఇనుపాముల గ్రామానికి చెందిన పట్టేటి చుక్కయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బొజ్జ సుందర్ గ్రామ శివాలయ చైర్మెన్‌తిరుగుడు జితేందర్ యాదవ్ , నాయకులు పాల్గొన్నారు.

చిరుమర్తి లింగయ్య హౌస్ అరెస్ట్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



దామరచర్ల మండలంలోని గణేష్‌పాడు వద్ద గల పెన్నా సిమెంట్(అంబుజా) కంపెనీ గనుల విస్తరణ, సున్నపురాయి ఉత్పత్తి పెంపుపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి వెళ్లకుండా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అడ్డుకుని నార్కట్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబు తారని ఆవేదన వ్యక్తం చేశారు.

చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

- చేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం రాష్ట్రప్రభుత్వం తెలంగాణ అభయహస్తం పథకం ఆమోదించింది. ఇందుకుగానూ 2024-25 సంవత్సరానికి రూ. 168 కోట్లు నిధులు విడుదల చేసినట్టు చేనేత , జోలీ శాఖ సహాయ సంచాలకులు ఇప్పటికే ప్రకటించారు. .ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి నేతా కార్మికులు ఆ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే పథకం వర్తింపజేస్తారు. నల్లగొండ జిల్లాలో చేనేత కార్మికులు జియో ట్యాగింగ్ ద్వారా 2700 మందిని గుర్తించారు.. అదేవిధంగా 2000 మంది కార్మికులు ఉన్నట్లు చేనేత జోలి శాఖ అధికారులు పేర్కొంటున్నారు. చేనేత జోలి శాఖ కింద పని చేసే కార్మికులకు అండగా ఉండేందుకు కార్మికులు పొదుపు చేసుకుంటే వారి ఆదాయానికి ప్రభుత్వం ఖాతాలో జమ చేస్తుంది.

తెలంగాణ అభయహస్త పథకంలోని అనుబంధ పథకాలు

-తెలంగాణ నేతన్న పొదుపు పథకం

కాలవ్యవధి 2 సంవత్సరాలు చెల్లించాల్సి ఉంటుంది.. ఈ పథకంచేనేత ఆ అనుబంధ కార్మికులకు సైతం వర్తింపజేస్తున్నారు.



వయసుతో సంబంధం లేకుండా ఈ వృత్తిపై ఆధారపడిన కార్మికులు వారి వేతనంలో 8శాతం. (1200) పొదుపు చేసుకుంటే ప్రభుత్వం 16శాతం (2400) జమ చేస్తుంది.

తెలంగాణ నేతన్నకు భద్రత

వయస్సుతో నిమిత్తం లేకుండా చేనేత వృత్తిపై ఆధారపడిన టీజీఎస్‌సీఓ (టిస్కో) ద్వారా మరణించిన వారికి కార్మికులకు5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించే విధంగా ఈ పథకాన్ని రూపొందించారు.

తెలంగాణ నేతన్న భరోసా పథకం

ఈ పథకంలో భాగంగా చేనేత కార్మికుడికి సం.నకు 18000అనుబంధ కార్మికుని 3 సం.నకు 6000 వారి ఖాతాలో జమచేయడం జరుగుతుందని చేనేత జోలి శాఖ అధికారులు పేర్కొంటున్నారు. నేతా కార్మికులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మూడు పథకాలు ఫిబ్రవరి 1 నుండి అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

చేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు ద్వారక్



తెలంగాణ నేతన్నకు భరోసా కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం మూడు పథకాలు అమలు చేస్తుంది. నేతన్న పొదుపు,నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. వయస్సుతో నిమిత్తం లేకుండా చేనేత కార్మికులు వృత్తిని కొనసాగించేవారికి ఈ పథకాన్ని ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి అమలు జరుపుతున్నాం . చేనేత జోలి శాఖ పరిధిలో పనిచేసే ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకొని సద్వినియోగ చేసుకోవాలి.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించండి

- ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి

నవతెలంగాణ-నాగర్జునసాగర్



రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి కోరారు. శనివారం నాడు నాగార్జునసాగర్‌లోని బీసీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీగా పనిచేసినప్పుడు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసినానని మరోసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించి శాసనమండలికి పంపిస్తే సమస్యల పరిష్కారానికి తోడ్పడుతానని అన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత ,ఏటిపి గాయత్రి ,తదితరులు పాల్గొన్నారు..

రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఈ నెల 21న జిల్లాకేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో నిర్వహించనున్న రైతుమహాధర్నాను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ కోరారు. శనివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లా రైతుల మహా ధర్నాకు మాజీ మంత్రి కేటీఆర్, జగదీశ్ రెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. రైతుభరోసా ఎకరానికి రూ.15వేలు ఇస్తామని మాటమార్చిందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో కాలేదన్నారు. గ్రామాల్లో కరెంట్ కోతలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు రైతులు, పార్టీ నేతలు, శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. . ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కల్లు గీత కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షులు కటికం సత్తయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బొర్ర సుధాకర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సింగల్ విండో చైర్మెన్ ధోటి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీలు. తండు సైదులు గౌడ్, తుమ్మల లింగస్వామి, నల్గొండ, కనగల్ తిప్పర్తి మండల అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి : టీఎన్జీవో

నవతెలంగాణ-మిర్యాలగూడటౌన్

తెలంగాణ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ కె రామకృష్ణారావుకు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం హుస్సేన్ ముజీబ్ వినతి పత్రం అందజేశారు. పెండింగ్ బిల్లులు మంజూరులో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు తీవ్ర అసహనంతో ఉన్నారు. కావునా వెంటనే పెండింగ్ బిల్లును మంజూరు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్, నగరశాఖ అధ్యక్షుడు కట్కూరు శ్రీకాంత్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి లక్ష్మణరావు, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘ అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ , తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కేతపల్లి

మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు గోలి సీతయ్య తల్లి గోలి భద్రమ్మ (80) అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె మృతదేహంపై కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. దహన సంస్కరాలకు ఆర్థిక సాయం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ లింగయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగన్నాథం గుడివాడ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ చిత్తలూరి వెంకటయ్య సత్తయ్య నరసింహ భాస్కర్ ఆలకుంట్ల సైదులు ఆలకుంట్ల నరసింహ గోలి ఎల్లయ్య చెవ్వుని రమేష్ గోలి వెంకన్న వేములకొండ వెంకన్న గోలి చంద్రశేఖర్ ఉన్నారు.



కొనసాగుతున్న రైతు భరోసాపై సర్వే

నవతెలంగాణ-మర్రిగూడ

లబ్ధిదారుల ఎంపికపై రైతు భరోసా సర్వేలో భాగంగా శనివారం తాహసీల్దార్ బక్క శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని కుదాబక్షపల్లి, సరంపేట, కొట్టాల, కొండూరు, బట్లపల్లి గ్రామాలలో రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా తాహసీల్దార్ బక్క శ్రీనివాసులు సిబ్బందికి సర్వేపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఆయన వెంట ఏవో హేమలత, సిబ్బంది ఉన్నారు.

గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వెంటనే అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని పేర్కొన్నారు. ఆ వృత్తిని గీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో తన జీవనోపాధి కోసం చేస్తున్నారన్నారు. తాటి చెట్లు ఎక్కే సమయంలో గీతా కార్మికులు ప్రమాదవశాత్తు కిందపడి ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి గీత కార్మికుడికి కాటమయ్య రక్షణ కిట్లు, సేఫ్టీమోకులు, పెండింగ్ ఎక్స్ గ్రేసియాలు, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.



మాజీ వైస్ ఎంపీపీని పరామర్శించిన చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కెట్‌పల్లి మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి అనారోగ్యంతో నల్గొండ లోనీ ఐకాన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా వారిని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంచి వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ సిబ్బందిని కోరారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

- సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-నాంపల్లి

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదంచేయాలని ఆ పార్టీ జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. శనివారం_ మండల కేంద్రంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ సీపీఐ(ఎం) ప్రజా సమస్యల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల సమస్యలు భూమిలేని నిరుపేదల సమస్యలు కార్మిక హక్కులు కార్మిక చట్టాలు రక్షణకోసం ఉద్యమాలు కొనసాగిస్తుందన్నారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలోని ఆర్థిక, సామాజిక అంశాలు, కార్మిక, కర్షక, పేదలు ,మహిళలు, ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరించే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, లక్ష్మయ్య, వెంకటయ్య, జైపాల్ రెడ్డి, యాదగిరి, సైదులు, గోపాల్, లక్ష్మయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

నవతెలంగాణ-దేవరకొండ, కొండమల్లేపల్లి



సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, సంఘటనల పై ఎప్పటికప్పుడు ఉన్నది ఉన్నట్టుగా నిర్భయంగా వాస్తవాలను రాసే పత్రిక నవతెలంగాణ పత్రిక అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం దేవరకొండ నియోజకవర్గంలోని నేరేడు గొమ్ము మండలంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ముక్కమల్ల వెంకటయ్యగౌడ్ వ్యవసాయ క్షేత్రం వద్ద ఏర్పాటు చేసినటువంటి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల ముఖాముఖి కార్యక్రమం వద్ద నవతెలంగాణ పత్రిక విలేకరులతో కలిసి 2025 సంవత్సర నూతన క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక ప్రజా సమస్యల పైన ఎప్పటికప్పుడు వాస్తవాలను రాస్తూ ఇటు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వార్తలు రాసే ప్రతి నవతెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాయిని మాధవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ జెడ్పీటీసీ బాలునాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోఠి యుగంధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కృష్ణయ్య, పాలంక నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

డీఏవోగా పద్మ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-చండూరు



స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా పద్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె నల్గొండ కలెక్టరేట్ నుండి బదిలీపై చండూరు ఆర్డీవో కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని, మున్సిపల్ ప్రజలకు సహకరించాలన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన తాంజవూరు రాజు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు పులిమామిడి నర్సిరెడ్డి శనివారం రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నిమ్మరజు రమేష్, పుప్పాల పెద్ద యాదయ్య, మాడెం జంగయ్య, పుప్పాల చిన్న యాదయ్య బొమ్మిడి యాదిరెడ్డి, వెంకటేష్,లింగంపాల్గొన్నారు.

సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చండూరు

మండలంలోని చామలపల్లి గ్రామంలో సగర సంఘాల ఆధ్వర్యంలో శనివారం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్ళేట్ల చిన్న మారయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ , కోశాధికారి కొలుగూరి ప్రవీణ్ , చామలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నేర్లకంటి శంకరయ్య , పట్టణ అధ్యక్షులు గంట వెంకటేష్ సీనియర్ నాయకులు కల్లేట్ల పెద్ద మారయ్య పాల్గొన్నారు.

అయిటిపాముల లిఫ్ట్ పనులు వేగంగా పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-కట్టంగూర్



మండలంలోని అయిటిపాముల గ్రామంలో చేపడుతున్న లిఫ్ట్ పనులను వేగవంతంగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో నిర్మించనున్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆయన ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. ఎనిమిది నెలల్లో ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసి 8వేల ఎకరాలను సాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ వద్ద నెలకొన్న రెండు ఎకరాల భూ సమస్యను త్వరలో పరిష్కరించి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతులు మీదుగా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ గంగం శ్రీనివాసరెడ్డి, డీఈఈ మారం శ్రీనివాస్, ఏఈఈ రాజశేఖరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, వల్లపు శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల వెంకట్‌రెడ్డి, ఎడ్ల పెదరాములు ఉన్నారు.

బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కమిటీ నియామకం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో శనివారం బీసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజుల ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా కొమ్మరాజు నాగమణి, నల్లగొండ జిల్లా కార్యదర్శి చెవల వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ పట్టణ కార్యదర్శిగా నక్క వెంకన్నలనుఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జరగబోయే స్థానిక ఎన్నికలలో బీసీలకు రాజ్యాంగపరంగా 42 శాతం పోటీ చేసే అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మరాజు నాగమణి, వెంకటేశ్వర్లు, నక్క వెంకన్న, బంటు దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఎన్టీఆర్ నిలిచారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా సాగర్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, చలపతిరావు, రామలింగయ్య, పాతురి ప్రసాద్ రాములు గౌడ్, తీరందాసు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో....

టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు సాగర్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బంటు వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఎన్టీఆర్ చేసిన సేవలు గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు. అదేవిధంగా కమ్మ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కమ్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి :మండల కేంద్రంలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి " సందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య ,సీనియర్ నాయకులు చెన్నారపు సత్తయ్య, చింత లక్ష్మణ్ మండల ప్రధాన కార్యదర్శి చింతరాజు , సీనియర్ నాయకులు బొబ్బిలి మల్లేశం యాదవ్, శివ, రామలింగం, లింగాల సరేందర్ పాల్గొన్నారు.

త్రిపురారం : మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలో టీడీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముప్పా అరుణ్ కుమార్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు సబ్బు బల రామ్ రెడ్డి, జిల్లామాజీ ఉపాధ్యక్షులు వెంకన్న , ఉపేందర్ నాయుడు, శ్రీనివాస్ యాదవ్ లక్ష్మీనారాయణ ,గురవయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంటు కమిటీ అధికార ప్రతినిధి నక్కారాంభనేష్ ముదిరాజ్, నాయకులు అంతటి రాములు గౌడ్, పసుపు లేటి క్రృష్ణా రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చండూరు : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా శనివారం కస్తాల క్రాస్ రోడ్ లో టీడీపీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మోగుదాల పార్వతమ్మ, భువనగిరి పార్లమెంట్ కమిటీ మెంబర్ ఎండి షరీఫ్ , మండల నాయకులు అబ్బనబోయిన అంజయ్య యాదవ్, పట్టణ నాయకులు గంట అంజయ్య, సీనియర్ నాయకులు బోడ బిక్షమయ్య సాపిడి నరసింహ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-తుంగతుర్తి



నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శనివారం నవోదయ ప్రవేశపరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య తెలిపారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొత్తం 206 మంది విద్యార్థులకుగాను అందులో 153 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 53 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఇట్టి పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్‌గా ఏ. ప్రవీణ్ కుమార్ సీఎల్‌ఓగా విష్ణు విధులు నిర్వహించారని తెలిపారు. ఇట్టి పరీక్షలకు నవోదయ విద్యాలయం చెలకుర్తి ప్రధానాచార్యులు ఆర్.నాగభూషణం సందర్శించినట్టు తెలిపారు.

ఏఎస్ రావు టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన విద్యార్థులు

నవతెలంగాణ-సూర్యాపేట



ఐఐటీ ఫౌండేషన్ కొలమానంగా పరిగణించ బడుతున్న డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ వారు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో నిర్వహించిన 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ 2వ లెవెల్‌లో సీటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మరోమారు సత్తా చాటారు. పదో తరగతిలో వై ప్రజ్ఞారెడ్డి 3వ ర్యాంకు, ఎస్ సాయి గోకుల్ 5వ ర్యాంకు, బి. ప్రణవి 19 ర్యాంకు సాధించగా 9వ తరగతి నుండి ఆర్. వెంకట సాయి ప్రణవ్ 3వ ర్యాంకు, డి.దినేష్ మల్లిక్ 4వ ర్యాంకు సాధించారు. రెండు రాష్ట్రాల్లో ఎంపికైన మొత్తం 43 మంది విద్యార్థుల్లో 5 మంది సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఉండటం ఆనందంగా ఉందని కరస్పాండెంట్ ఆర్. ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మురళీధర్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

మహిళలు స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వర్తించాలి

- అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో పనిచేసే మహిళలు స్వేచ్ఛగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధ పరిష్కార చట్టంపై జిల్లా సమైక్య మహిళలకు మండల సమైక్య మహిళలకు ఎన్జీఓలకు మహిళా ఉద్యోగులకు మహిళా శిశు సంక్షేమ శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛగా తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు. పదిమంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న ఉన్నచోట మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు నిరోధించడానికి మహిళలు ధైర్యంగా వారి పనులు



వారు చేసుకోవడానికి అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ప్రతి శాఖ అధికారి హోటల్స్, షాపింగ్ మాల్స్, ప్రయివేట్ హాస్పిటల్స్ నన్ను కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 10 మంది కంటే తక్కువ ఉన్న ప్రభుత్వ ప్రయివేట్ సంస్థలలో చెందినవారు ఎలాంటి వేధింపులు జరిగిన జిల్లా స్థాయిలో ఉన్న స్థానిక ఫిర్యాదుల కమిటీలో ఫిర్యాదు చేసుకొనవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి మాట్లాడుతూ మహిళ ఉద్యోగి నెల ఇష్టానికి వ్యతిరేకంగా ఉండే ఎటువంటి లైంగిక చర్య అయిన పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల కిందికి వస్తుందని తెలిపారు. మహిళలు తమ ఫిర్యాదులను అంతర్గత ఫిర్యాదుల కమిటీ కి అందజేయాలని తెలిపారు. జిల్లాలో ఉన్న ఎన్జీవోలు అందరూ జిల్లా మహిళా సమైక్యలు కూడా మహిళా చట్టాలపై మహిళలందరికీ అవగాహన పరచాలని తెలిపారు. మహిళలకు వికలాంగులకు పిల్లలకు ఉచిత న్యాయ సేవలు అందించబడతాయని దానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 ఫోన్ చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ నరసింహారావు, ఏసీడీపీఓ రూప, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్మన్ శిరీష, సభ్యులు లత, అనసూయ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య నాయుడు ,జండర్ స్పెషలిస్టులు రేవతి, వినోద్, తేజస్విని, క్రాంతి, సఖి సిబ్బంది ,ఎన్జీవోలు, డిఎల్ఎస్ఎ సభ్యులు పాల్గొన్నారు.

రెండు ప్రయివేటు బస్సులు ఢీ
ఇద్దరు దుర్మరణం



నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్-విజవాడ జాతీయ రహదారిపై సూర్యాపేటలోని ఎస్వీ కాలేజీ సమీపంలో శనివారం తెల్లవారు జామున రెండు ప్రయివేటు బస్సులు ఢీకొన్నాయి. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఏరియాస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....రెండు బస్సులు గుంటూరు నుంచి హైదరాబాద్‌కు వస్తుండగా స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజి మూల మలుపు వద్ద ముందు వెళ్తున్న ప్రయివేట్ బస్సును వెనుక నుండి వస్తున్న మరో ప్రయివేట్ ట్రావెల్ బస్సు ఢీ కొట్టింది. దీంతో జింగ్ ట్రావెల్స్ బస్సు ముందు అద్దం పగలడంతో బస్సులో ఉన్న క్లీనర్ సాయి ప్రమాద ధాటికి బయటికి ఎగిరి బస్సు ముందు చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ముందు వెళ్తున్న యోలో ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న పాషా అనే ప్రయాణీకుడు ప్రమాద కుదుపుకి గుండెపోటుతో మరణించగా మొత్తంగా ఐదుగురు ప్రయాణీకులు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న సూర్యాపేట పట్టణ సీఐ వీర రాఘవులు ఆధ్వర్యంలో మృతులను, క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా అడ్డంగా ఉన్న బస్సును తొలగించి యథావిధిగా వాహనాలు ప్రయాణించేలా చర్యలు చేపట్టారు. యోలో బస్సు నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని సిఐ వీర రాఘవ తెలిపారు.

పశువుల కొట్టంగా... డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

- వెంటనే అర్హులకు పంపిణీ చేయాలని డిమాండ్
- సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బత్తుల తిరుమలేష్

నవతెలంగాణ-నూతనకల్



గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన సుమారు 32 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గత శాసనసభ సభ్యుల నిర్లక్ష్యంతో పంపిణీకి నోచుకోక పశువుల పాకగా, అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిన సంఘటన మండల పరిధిలోని చిల్పకుంట్లలో కనిపిస్తుంది. మండల పరిధిలో అనేక గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ దారులు నిర్మాణం చేపట్టలేక మధ్యలో వదిలేసిన సంఘటనలు కూడా ఉన్నప్పటికీ మాజీ జెడ్పీటీసీ సభ్యుడి ప్రత్యేక కృషితో సుమారు 32 ఇండ్లను ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించారు. కానీ పంపిణీలో నిర్లక్ష్యం జరగడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సంబంధిత మండల అధికారులు స్పందించి పంపిణీ చేయకపోతే నిరుపయోగంగా ఉండి శిథిలమయ్యే పరిస్థితికి దారితీస్తుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన వారికి వెంటనే పంపిణీ చేయాలి.



సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బత్తుల తిరుమలేష్

గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిపై పూర్తిగా విచారణ చేసి అర్హులైన వారికి వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బత్తుల తిరుమలేష్ ప్రజా ప్రతినిధులను సంబంధిత మండల అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ

- రూరల్ ఎస్సై బాలు నాయక్

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ అని రూరల్ ఎస్సై బాలునాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నవతెలంగాణ పత్రిక ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వాలకు, వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. నూతన సంవత్సరంలో నవతెలంగాణ పత్రికకు మంచి ఆదరణ లభించాలని, నాడైనా నేడైనా ప్రజా సమస్యను వెలికి తీయడంలో నవతెలంగాణ పత్రిక ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రహీముద్దీన్, రైటర్ అస్గర్ అలీ, శ్రీనివాస్, నవతెలంగాణ రూరల్ రిపోర్టర్ మానక సైదులు, ఇన్‌చార్జి మండల్ రెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కోదాడటౌన్



సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక కోదాడ పట్టణంలో రాష్ట్ర మహాసభలకు విజయవంతం కోసం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.రాష్ట్ర నలు మూలల నుంచి 600 మంది ప్రతినిధులతో. జనవరి 25 నుండి 28 వరకు జరుగు రాష్ట్ర మహాసభలకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. రాష్ట్రంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నిరంతరం ఉద్యమాలు చేస్తుందని వారన్నారు. చరిత్ర గల గడ్డ సంగారెడ్డి జిల్లాలో భారీ ఎత్తున ఎర్రజెండాలతో ప్రజాప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందన్నారు. దీనికి కేంద్ర రాష్ట్ర నాయకత్వం వస్తారన్నారు.దీనికి వేలాదిమందిగా కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జుట్టుకొండ బసవయ్య, టౌన్ కార్యదర్శి ఎం. ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, వెంకన్న, ఏసోబు శ్రీనివాస్, జె.సాయికుమార్, శరబంధరెడ్డి, సత్తిరెడ్డి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించండి

నవతెలంగాణ-నూతనకల్



బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి రాములునాయక్ తల్లిదండ్రులను కోరారు. శనివారం మండల కేంద్రంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌తో 6-14 ఏండ్లుగల బడి బయట పిల్లల సర్వే నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర బజార్లో ఇద్దరు పిల్లలను బడిలో నమోదు కాలేదు అని గుర్తించినట్లు తెలిపారు. ఈ సర్వేలో మండల సీఆర్పీలు బొడ్డుపల్లి జానకి రాములు, తాడూరు వీరస్వామి, కనకం రవీందర్ తదితరులు పాల్గొన్నారు .

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రోడ్లపై జరిగే ప్రమాదాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి. సురేష్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక సుధాకర్ పి.వి.సి.ఫ్యాక్టరీలో పని చేస్తున్న సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తితో పాటు పక్కన ఉన్న వ్యక్తి తప్పనిసరిగ సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చన్నారు. వాహనదారులు రోడ్లు దాటేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా చూసుకొని రోడ్డు దాటాలని చెప్పారు. ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలని తెలిపారు. వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు, ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు. వాహనాల లైట్లను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు. వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ, ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. క్రమం తప్పకుండా మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు. అవగాహన కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, మోటార్ రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి, ఏ ఆదిత్య, వెంకటేష్ ,సహాయ వాహన అధికారులు పాల్గొన్నారు.

శ్రీ సాయి కంటి ఆస్పత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్డీఓ వేణు మాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

శ్రీ సాయి కంటి ఆసుపత్రి సేవలను సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎఎస్పీ నాగేశ్వరావు, ఆర్డీఓ వేణు మాదవ్‌లు పేర్కొన్నారు. శనివారం స్థానిక హైటెక్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ సాయి కంటి ఆసుపత్రిని వారు ప్రారంభించి మాట్లాడారు. నిర్వాహకులు డాక్టర్ రమేశ్‌కుమార్ మాట్లాడుతూ తన అనుభవంలో 18వేల ఆపరేషన్లు చేసి ఎన్నో అవార్డులు అందుకున్నారని గుర్తు చేశారు. పేద ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామని ప్రతి రోజు పేదలకు ఉచితంగా కంటి, రెటినా పరీక్షలు చేస్తానన్నారు. అనంతరం నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సల్వాది భావన, విక్రమాదిత్య, సాయిరాం, చీదెటి వెంకట్రెడ్డి, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డప్పుతో దరువు వేద్దాం.. హక్కులను సాధిద్దాం

నవతెలంగాణ-మఠంపల్లి

ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డప్పులు,వెయ్యి గొంతుల సభకు ఎంజేఎఫ్ పూర్తి మద్దతును ప్రకటిస్తుందని ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శనకు రాష్ట్రంలో ఉన్న మాదిగ జర్నలిస్టులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.వర్గీకరణ సాధకుడైన మంద కృష్ణన్న నాయకత్వంలో దండోరా సమాన హక్కుల కొరకు పయనమై మానవ హక్కుల దండోరా వేసిందన్నారు.సమాజానికి మేల్కొపైన డప్పు మాదిగ అస్థిత్వ దరువులను మోగించిందన్నారు.ఈసమావేశంలో సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు,జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, మండల నాయకులు పల్లె సుధాకర్, చిలక సైదులు, దేవపంగు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్దన్ గౌడ్

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర అధికార పార్టీ కాంగ్రెస్ గత ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆ సంఘ రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్ధన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే మెరుగైన విధానాలతో 2024 అక్టోబర్18న హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్లను ప్రభుత్వం ఇస్తున్న కిట్లు అందరికీ త్వరలో అందజేయాలని కోరారు. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని ప్రమాద బాధితులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్‌ని టాడీ కార్పొరేషన్‌కు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న రాష్ట్రవ్యాప్తంగా జరిపే నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో గీతా కార్మికుల పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ గ్రామ శాఖ అధ్యక్షులు బూడిద మల్లయ్య , కారింగుల వీరభద్రం, నాయకులు మొగుళ్ళ రవి, మొగుళ్ల శ్రీరాములు, బండపల్లి జలంధర్, చందు, శ్రీను శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కాశయ్య ఆశయ సాధనకు కృషి

నవతెలంగాణ-పాలకవీడు



మండలకేంద్రానికి చెందిన సీపీఐ(ఎం) మాజీ సర్పంచ్, మీసాల కాశయ్య ఆశయ సాధనకు కృషి చేస్తామని, ఆ పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ అన్నారు. శనివారం ఇటీవల మరణించిన కాశయ్య దశదిన కా ర్యక్రమంలో అనంత ప్రకాష్‌తో పాటు మండల కమిటీ సభ్యులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. కాశయ్య సర్పంచిగా గ్రామ అభివృద్ధికి పాటుపడుతూనే సీపీఐ(ఎం) అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరచి, పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ముషం నర్సింహ, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ మట్టేష్, మాజీ ఎంపీటీసీ దొంగరి వెంకటయ్య, మాజీ సర్పంచ్ గుర్రం ధనమూర్తి, మండల నాయకులు వడ్డే సైదయ్య, దిద్దికుంట్ల పురుషోత్తంరెడ్డి, ఎర్రెడ్ల మల్లారెడ్డి, యేసురత్నం, నందయ్య, వెంకటేశ్వర్లు, వంద నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో పద్మ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేట



సమాజ సేవలో లకు మారపు పద్మ సేవలు అభినందనీయమని వాసవి క్లబ్ ఐఈసి ఆఫీసర్ లు శింగిరికొండ రవీందర్, తోట శ్యాం ప్రసాద్‌లు అన్నారు. వాసవి వనిత క్లబ్ ట్రెజరర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా నాయకురాలు పద్మ పుట్టినరోజు సందర్భంగా శనివారం స్థానిక తన నివాసంలో పేద ప్రజలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మ సీతారామచంద్రస్వామి దేవాలయం ధర్మకర్తగా, సమాజ సేవకురాలుగా సేవలం దించారని కొనియాడారు. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు వరద బాధితులకు రూ.1 లక్ష విలువ గల నిత్యవసర సరుకులు సేకరించి పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లకు మారపు రాములు, వాసవి క్లబ్ అడిషనల్ సెక్రటరీ తల్లాడ సోమయ్య, గోసేవ డిస్టిక్ ఇంచార్జ్ మిట్టపల్లి రమేష్, గుండా సుదామాదురి, వనమా అనురాధ, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి, కార్యదర్శి పాలవరపు భవాని,ఫాస్ట్ ప్రెసిడెంట్ పసుపర్తి జ్యోతి, వైస్ ప్రెసిడెంట్ ఊటూకూరి కవిత, గుడుగుంట్ల లక్ష్మి, మిర్యాల అరుణ, బెలీదే లక్ష్మి, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సోమన్న గౌడ్‌కు మాతృ వియోగం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



మండల పరిధిలోని నసీంపేట గ్రామంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దంతూరి సోమన్న గౌడ్ మాతృమూర్తి దంతూరి గౌరమ్మ (88) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా శనివారం గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్ ఆమె భౌతిక కాయంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరమ్మ తన జీవిత కాలంలో గౌడలంతా ఏకతాటిపై ఉండేందుకు కృషి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుణగంటి వెంకటేశ్వర్లు గౌడ్, దంతూరి సోమన్న, జలగం మల్లేష్, మద్దెల వెంకన్న, భూపతి రాములు ,గుణగంటి బిక్షం, శ్రీనివాస్ ఉన్నారు.

ఇసుక లారీలు పట్టివేత

నవతెలంగాణ-చింతలపాలెం



ఇసుక లారీలు పెట్టుకున్నట్లు ఎస్సై అంతిరెడ్డి శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం తెల్లవారుజామున జగ్గయ్యపేట వైపు నుండి చింతలపాలెం వైపు అక్రమంగా ఇసుకను లారీల ద్వారా అక్రమంగా తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు చింతలపాలెం పోలీస్ వారు, దొండపాడు గ్రామ శివారు వద్ద దొంగతనంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు లారీలను పట్టుబడి చేసి, పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించడమైనదన్నారు.ఇసుక లారీలలో ఒక లారీ హైదరాబాదుకు ఇసుకను తీసుకొని వెళుతున్నదని, రెండవ లారీ మేళ్లచెరువుకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్టు తెలిపారు.మొదటి లారీ డ్రైవర్ పేరు జడ సురేష్, రెండవ లారీ డ్రైవర్ పేరు ఎస్.కె నాగ సైదా అన్నారు.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వ్యవసాయేతర భూముల పరిశీలన

నవతెలంగాణ-నూతనకల్

రైతు భరోసా విచారణలో భాగంగా వ్యవసాయే తర భూములను శనివారం మండల పరిధిలోని పెదనేమిలా, మాచనపల్లి, ఎర్రపహాడ్ కొత్త తండాలలో తాహసీల్దార్ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యం కానటువంటి భూముల వివరాలను సేకరించడానికి రైతులు సహకరించాలని కోరారు. విచారణ అనంతరం ఈ నెల 21 నుండి 24 వరకు జరుగు గ్రామ సభలలో ఇట్టి జాబితాను ప్రదర్శించి అభ్యంతరాలను తీసుకున్న అనంతరం నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళి, ఏఈఓ మౌనిక, సర్వేర్ తదితరులు పాల్గొన్నారు

సెమినార్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

పౌర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో 19న జరిగే సెమినార్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.75ఏండ్ల భారత రాజ్యాంగంపై గమ్యం గమనం పై సూర్యాపేట జిల్లా కేంద్రంలో తిరుమల గ్రాండ్ హాల్లో జరుగు ఈ సెమినార్ కు రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీనియర్ జర్నలిస్టు రామ చంద్రమూర్తి, మల్లెపల్లి లక్ష్మయ్య, మాడభూషి శ్రీధర్, ధర్మార్జున్, హాజరుకానున్నట్లు తెలిపారు.

ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజా సమస్యలపై కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులందరూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు అమలుకు అధికారులు సర్వే కార్యక్రమాలలో ఉన్నందున ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

సాగు చేయని భూములను గుర్తించాలి

నవతెలంగాణ-చివ్వెంల

అధికారులు సమన్వయం చేసు కుంటూ క్షేత్ర స్థాయి పర్యటనలు చేస్తు సర్వే నెంబర్ ప్రకారంగా సాగు చేయని భూములను గుర్తించాలని మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. మండలంలోని గాయంవారిగూడెం, దురాజ్‌పల్లి రెవెన్యూ గ్రామాలలో రైతు భరోసా పథకంలో సాగుకు యోగ్యం కానీ భూముల ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. అధి కారులు సమన్వయం చేసు కుంటూ భూములను గుర్తించాలని చెప్పారు. కోళ్ల ఫామ్స్, రైస్ మిల్లులు, పరిశ్రమల వివరాలు నమోదు చే యాలని ఆదేశించారు. కా ర్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్ఐ శ్రావణి, వ్యవసాయ విస్తరణ అధికారులు శైలజ, సహస్, సర్వేయర్ శ్యామ్, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్‌లోని వేదాంత భజన మందిరంలో శనివారం గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణం, సీతారామచంద్ర మాస కళ్యాణ, మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, పట్టు వస్త్రాలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సమర్పించారు. వేద మంత్రోచ్చరణలు, సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తకంగా దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు, రామానుజా చార్యులు, ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదాంత భజన మందిరం దేవాలయ కమిటీ అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నకిరేకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, సోమ సుమన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, బోనగిరి వెంకటేశ్వర్లు, శీలా శంకర్, దంతాల సందీప్, అంతటి వెంకటేష్, వీరవెల్లి రామ్మూర్తి, ఓరుగంటి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలకేంద్రమైన గరిడేపల్లిలో టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. గరిడేపల్లిలోని కల్మల్ చెరువు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లగొండ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు మండవ వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ నిరుపేదలు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు అందరికీ ఆదర్శమూర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కీసరి నాగయ్య, కస్తాల కనకరత్నం, పాత కోటి లింగారెడ్డి, మాచర్ల రవి, నందిపాటి రవీందర్, ఎస్.కె రహీం, తిరపయ్య, పాండు నాయక్, లక్ష్మి, సుబ్బయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ '

నవతెలంగాణ-మోతె



వాసుదేవరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రేక్షకుల ఆరాధ్య దైవము నందమూరి తారకరామారావు అని తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర వాణిజ్య విభాగము మాజీ ప్రధాన కార్యదర్శి కోడే వాసుదేవరావు అన్నారు. శనివారం మండల కేంద్రముతో పాటు తుమ్మలపల్లి, మామిళ్లగూడెం, విభళపురము, రాంపురంతండా గ్రామాలలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యదర్శి బయనారాయణ, మహేష్, రాములు, సైదులు, రవి, మైసయ్య, అఖిల్, వెంకట నరసయ్య, వెంకన్న, సందీప్, గణేష్, హనుమంతు, కిషన్ పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి రద్దు

● కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మబి ఇండ్ల సర్వే జరుగుతున్న నేపథ్యంలో సోమవారం (20.01.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేశామని కలెక్టర్ హనుమంత రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా తేది. 20.01.2025 సోమవారం నిర్వహించే ప్రజావాణిని రద్దు చేశామన్నారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని, సర్వే కోసం వస్తున్న అధికారులకు అందుబాటులో ఉండడం కోసం ప్రజావాణిని రద్దు చేశామన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఓరుగంటి నర్సింహాగౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబానికి సామాజిక నాయకులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా కోటఎల్లయ్య కుటుంబానికి రూ.5000, షేక్మున్నాబి కుటుంబానికి మరొక రూ.5000 అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి రమేష్‌గౌడ్, గంజి సందీప్, పండుగ కిరణ్, బొమ్మారపు బాలరాజ్, షేక్ యాకుబ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన సామ మనీష్‌రెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయపడి ఆసుపత్రి చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ మాజీ ఎంపీటీసీ మదూరి జ్యోతి రామచంద్రరావు కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతోమంది పేదలకు, బాధితులకు మనోధైర్యాన్ని కలిగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, ధనుంజయ, గ్యారకిష్ట, గట్టు బల్లఅంజయ్య, ఇట్టే రాంరెడ్డి, పిల్లి సంజీవ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లారీ అదుపుతప్పి బోల్తా...తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం అనాజిపురం మూలమలుపు వద్ద పీడీఎస్ బియ్యం లోడ్‌తో వెళున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది.ప్రాణ నష్టం జరుగలేదు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల నాయకులు ఏదునూరి మల్లేశం మాట్లాడారు.గతంలో కూడా ఇదే మలుపు వద్ద అనేక ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోవటం జరిగిందని, సూచికబోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్అండ్‌బీ అధికారులు అధికారులు స్పందించి ప్రమాద సూచికబోర్డును ఏర్పాటు చేసి మూలమలుపును తీసి స్ట్రైట్ రోడ్ వేసేవిదంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు గతంలో కూడా గ్రామా సర్పంచ్ అనేక సార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లామన్నారు.

బీజేపీ మండల అధ్యక్షునిగా వినోద్‌కుమార్‌నాయక్

నవతెలంగాణ-బొమ్మలరామారం



బీజేపీ మండలఅధ్యక్షునిగా మండలంలోని కంచల్‌తండాకు చెందిన మాలోత్ వినోద్‌కుమార్‌నాయక్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి పదవి నుండి మొదలుకొని రాష్ట్రపతి వరకు ఆర్థిక, కుల, మత, భేదాలు లేకుండా దేశం కోసం ధర్మం కోసం ప్రజల కోసం నిస్వార్థంతో పనిచేసే సాధారణ వ్యక్తులను సైతం బీజేపీ గుర్తించి వారికి తగిన పదవులు కల్పిస్తుందన్నారు.తనకు మండల అధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు, జిల్లా అధ్యక్షులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సరస్వతి విద్యాలయం పాఠశాల ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



మండలకేంద్రంలోని సరస్వతి విద్యాలయం పాఠశాలలోఆయాగా పని చేస్తున్న రేణుక తండ్రి రాగీరు అంజయ్య అనారోగ్య కారణంతో ఇటీవల మృతి చెందారు.కాగా మృతురాలి కుటుంబానికి పాఠశాల తరఫున 25కేజీల బియ్యం, రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య, వైస్‌ప్రిన్సిపాల్ ఐలయ్య, ఉపాధ్యాయులు విష్ణు, యాసిన్, సుధాకర్, మహేశ్వరి, శైలజ, కృష్ణవేణి, లక్ష్మి, ఉపేంద్ర, మమత,అప్రజిత, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేములవీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇమామ్ కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జనుకల ప్రభాకర్, కునూరు సాయికుమార్‌గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ గంపల రామచందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎండి రేహాన్, ఎండి అక్రమ్, గోగు సత్తయ్య, గొలుసుల ప్రసాద్, మోటే రమేష్, గోగు హరి ప్రసాద్, మీర్జా ఖదీర్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కబడ్డీ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండల పరిధిలోని మానాయకుంట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సాహు మాహరాజ్ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గ్రామీణ ద్వితీయ కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించారు.ఈ క్రీడోత్సవాలలో పలు జట్లు తలపడగా గెలిచిన జట్లకు శుక్రవారం ప్రైజ్‌మనీ అందజేశారు. కబడ్డీ పోటీలలో మొదటి బహుమతిగా నూతనకల్ జట్టుకు రూ.12వేలు, రెండవ బహుమతిగా రాజపేట జట్టుకు రూ.10వేలు, మూడవ బహుమతిగా రేపాక (డి) జట్టుకు రూ.8వేలు, నాలుగవ బహుమతిగా మానాయికుంట జట్టుకు రూ.6వేలు, ఐదవ బహుమతిగా మానాయకుంట (కమిటీ) జట్టుకు రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ నిర్వాహకులు, క్రీడాకారులు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పబ్బు రాజుగౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్ జన్మదిన వేడుకలను



శనివారం కాంగ్రెస్ మున్సిపల్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్‌గౌడ్, చెరుకు లింగ స్వామిగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు పట్టణకేంద్రంలోని అమ్మానాన్నా అనాధాశ్రమంలో పుణ్యక్షేత్రంలో పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివస్వాములకు అన్నప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మండల, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, కౌన్సిలర్లు బొడిగె అరుణ, ఎమ్‌డి.బాబాషరీఫ్, నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, బొబ్బిళ్ల మురళి, తొర్పునూరి రవి, రాచకొండ భార్గవ్, జంగయ్యగౌడ్, ఎమ్‌డి.గౌస్‌ఖాన్, ఎస్‌కె.జానీబాబు, బండమీది ఎల్లయ్య వర్కాల రాజు, పస్తం గంగరాములు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు జన్మదిన వేడుకలను కౌన్సిలర్లు, ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ కార్మికులు, మహిళా సంఘాల సభ్యురాళ్లు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను గజమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేక్ కట్‌చేసి, స్వీట్లు పంపిణీచేశారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, ఉద్యోగులకు దుస్తులు పంపిణీచేశారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కౌన్సిలర్లు దండ హిమబిందు అరుణ్‌కుమార్, బండమీది మల్లేశం, అంతటి విజయ లక్ష్మీ, పోలోజు వనజ, కాసర్ల మంజుల, బొడిగెఅరుణ, తాడూరి శిరీషపరమేశ్, సందగల్ల విజయ, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, కామిశెట్టి శైలజ, ఎమ్‌డి.బాబాషరీఫ్, ఉద్యోగులు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డు ఇవ్వాలి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అన్ని అర్హతలు ఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో ఆపార్టీ భువనగిరి మండల కార్యదర్శివర్గ సమావేశం మండల కార్యదర్శి వర్గసభ్యులు ఏదూనూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల నుంచి బీఆర్ఎస్ పాలనలో అనేక సార్లు పేదలు రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టి అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం పట్టకుండ, ప్రజలను ఇబ్బంది పెట్టిన బీఆర్ఎస్‌ను



ఓడించి కాంగ్రెస్‌కు అధికారమిస్తే గెలిచే వరకు అనేక సంక్షేమపథకాలు ప్రకటించిన ఈ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. అమలుచేయడంలో గత ప్రభుత్వ విధానాలే అమలు చేస్తుందని విమర్శించారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తానన్న ఈ ప్రభుత్వం ఒక్కో గ్రామంలో 100 నుండి 200 మంది దాకా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకుంటే కేవలం 20 నుండి 50 మందికి మాత్రమే రేషన్‌కార్డులు సాంక్షన్ అయినట్టు చెప్తున్నారని తెలిపారు. మరి మిగతా వారి పరిస్థితి ఏమి కావాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హత కలిగి దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి పాల్గొన్నారు.

ఆటోలో నిండు గర్భిణీ ప్రసవం

● 108 వాహనాంలో భువనగిరి జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలింపు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

వలస కూలి అయిన నిండు గర్భిణీకి పురిటినొప్పులు రావడంతో ఆస్పత్రికి తరలిస్తుండగా ఆటోలోనే ప్రసంగించిన సంఘటన మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం..భువనగిరి మండలంలోని తాజ్‌పూర్‌లో బీహార్ నుంచి పని కోసం వలస వచ్చి నివసిస్తున్నటువంటి గర్భిణి మహిళ కుష్బదేవి (30) ఉదయం 11 గంటల సమయంలో పురిటినొప్పులు రావడంతో ఆమె భర్త అఖిలేష్‌యాదవ్ ఆటోలో ప్రభుత్వాస్పత్రికి తరలించే క్రమంలో భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ హైవే వద్ద ఆటోలోనే నవజాత శిశువుకు జన్మనిచ్చింది. వెంటనే అప్రమత్తమైన ఆటోడ్రైవర్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించాడు. వెంటనే సంఘటనా స్థలానికి 108 అంబులెన్స్ నియోనటల్ 108 అంబులెన్సు రెండు సంఘటనా స్థలానికి చేరుకునే లోపే ఆటోలో ప్రసవించిన మహిళ మూడోకాన్పులో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అది గమనించిన 108 సిబ్బంది వెంటనే నవజాత శిశువును, తల్లిని అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స అందిస్తూ జిల్లా ప్రభుత్వాస్పత్రికి హుటాహుటిన తరలించారు.తల్లీబిడ్డా



క్షేమంగా ఉండడంతో, సకాలంలో స్పందించి తల్లి బిడ్డలను ఆస్పత్రిలో చేర్చిన 108 నియోనటల్ అంబులెన్స్ ఈఎంటీవిశ్వం, పైలట్ అభిలాష్ , 108 ఎమర్జెన్సీ అంబులెన్స్ ఈఎంటీ రాజేందర్, పైలెట్ లింగస్వామిలను కుటుంబసభ్యులు, స్థానికులు అభినందించారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

చౌటుప్పల్ దివిస్ లాబరేటరీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను కలెక్టర్ హనుమంతరావు శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి-భువనగిరి జిల్లాలోని 188 పాఠశాలల్లో 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న 5944 మంది విద్యార్థిని, విద్యార్థులకు



జిల్లా విద్యాశాఖ వారి తరుపున ఉచిత స్టడీ మెటీరియల్‌ను (హింది, తెలుగు, ఇంగ్లీషు) కరదీపికలను సంబంధిత ఉపాధ్యాయులచే తయారు చేసిన 'దీవీస్" లాబోరేటరీ, చౌటుప్పల్ వారి ఆర్థిక సౌజన్యంతో ముద్రించగా, కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా విద్యాశా ఖాధికారి, సత్యనారాయణ విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు. మున్ముందు కూడా ఇలాగే విద్యవ్యవస్థకి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆ యాజమన్యాన్ని కోరారు. వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దీవిస్ యాజమన్యం తరుపున కిషోర్ కుమార్,గోపి కార్యాలయ సహాయ సంచాలకులు ప్రశాంత్‌రెడ్డి, డీసీఈబీ సెక్రెటరీ పాండునాయక్, ఏ సీజీఈ రఘురాంరెడ్డి, బుక్ డిపోమేనేజర్ రంగరాజన్, ఎంఈఓలు నాగవర్ధన్‌రెడ్డి, లక్ష్మీ, సెక్టోరల్ అధికారులు జె.శ్రీనివాసులు, రాధ, లింగారెడ్డి, నరహరి, హెచ్‌ఎం రమేశ్, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట



మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్‌లో మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి శనివారం తెలంగాణ తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సురేందర్‌రెడ్డి, హనుమంతరావు, స్వామి, శేఖర్, పురుషోత్తంరెడ్డి, మురళీధర్, మాధవి, భవాని తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ ఎస్సైగా ఉపేందర్

నవతెలంగాణ-మోటకొండూర్



మోటకొండూర్ ఎస్సైగా నాగుల ఉపేందర్‌ను నియమించినట్లు రాచకొండ కమిషనర్ నుండి శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై పాండు మహేశ్వరానికి బదిలీ అయ్యారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లాకేంద్రంలో నిర్వహించే తెలంగాణ సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,జిల్లా నాయకులు మేక అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు.పోరాటాల సారథి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి కేంద్రంలో జరుగుతున్నాయన్నారు. మహాసభలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు పోరాట కార్యాచరణ రూపొందిస్తామన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐఎం పార్టీ అనునిత్యం పోరాటాలు చేస్తుందని అన్నారు. భూమి, కూలీ, కార్మిక, మహిళా పోరాటాల్లో అగ్ర భాగానా నిలుస్తుందని ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బలమైన పోరాటాలు నిర్వహిస్తు ఒదన్నారు. మహాసభల ప్రారంభ సూచికగా 25న జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు అధికంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగి సోములు, పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివకుమార్, నాయకులు నీల అయిలయ్య, నాగటి లక్ష్మణ్, పల్లె సత్యనారాయణ, మేడి ముకుంద, బీంపాక ప్రశాంత్, గంజి అశోక్, కుందూరి వెంకటేశం, తరిగొప్పుల వెంకట్‌రెడ్డి, గుంజ సైదులు పాల్గొన్నారు.

పశువుల గర్భకోశ వ్యాధి నివారణకు హెల్త్ క్యాంపు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆలేరు మండలం రగావపురం గ్రామంలో పశువుల గర్భకోశ వ్యాధి నివారణ కొరకు శనివారం పశువైద్యుల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు.75 పశువులకు వైద్య చికిత్స అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ చైతన్య డాక్టర్ నవీన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ



అరెప్రశాంత్, పాలసంఘం చైర్మెన్ శీలం వెంకట నర్సింహారెడ్డి, సూపర్వైజర్ భాను గోపాలమిత్రలు కృష్ణ, శ్రీకాంత్, సుధాకర్, కుమార స్వామి, మల్లేష్, మహేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికకే సర్వే

నవతెలంగాణ-వలిగొండ రూరల్

వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలు గుర్తించడంతో పాటు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, భూమిలేని రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో లబ్దిదారులను ఎంపిక చేయడం కోసం మండలస్థాయి అధికారుల బృందాలు శనివారం నరసాపురం, ముద్దాపురం, గోల్నేపల్లి,టేకులసోమారం, వలిగొండ, వెల్వర్తి గ్రామాలలో సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాధం, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ అధికారి అంజనీదేవి, డీటీ పుష్ప, ఆర్ఐలు మనోహర్, కరుణాకర్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



తెలుగోడి గుండెల్లో గుడి కట్టుకున్న మహనీయుడు ఎన్టీఆర్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

తెలుగు ప్రజలలో గుండెల్లో గుడికట్టుకున్న మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం నందమూరి యువసేన నాయకులు మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం నివాసంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతికి, తెలుగు భాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు.తెలుగువారి ఆత్మగౌరవం,కోసం కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు.. ఒక శక్తి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిలివేరు భిక్షపతి, రాచర్ల ఈశ్వర్, గుండ్ల లింగస్వామి,సత్యబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట మండల కేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యనిర్వహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్, మండలం ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, రామన్నపేట పట్టణ శాఖ అధ్యక్షులు దిండిగల రాములు, చేనేత నాయకులు గోశికచక్రపాణి, రామన్నపేట బీసీ సెల్ మండల



ఆలేరులో..

అధ్యక్షులు పున్న వెంకటేశం, బోగారం మాజీ సర్పంచ్ రాపోలు బలరాములు, నాయకులు కురుమ మహేందర్, సాయినిశేఖర్, గంజి వీరయ్య, గాదే జాని, నర్సింహ, గాదె యాదయ్య, ఉప్పల సత్యనారాయణ, వడ్లకొండ సత్తయ్య, వడ్లకొండ నర్సింహ, ఐలయ్య, దొంతయాదగిరి, సత్యనారాయణ, నర్సింహ, అనంతాచారి, రాములు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి: భువనగిరి పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్‌గుప్తా, నాయకులు దూసరి చంద్ర శేఖర్‌గౌడ్, మాటూరి శ్రీనివాస్, నాయిని విద్యాసాగర్, మాటూరి ఆంజనేయులు, ఎనబోయిన కనకయ్య, సిరికొండ సైదులు, బర్ల యాదిరెడ్డి, మార్క్, దాసరి కృష్ణ, కాదరి నాగమల్లయ్య మెడబోయిన దశరథ, ఊదరి శ్రీశైలం, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి, సినిమా పరిశ్రమ హైదరాబాదుకు రావడానికి, విభిన్న పాత్రలతో ప్రజల ఆధార అభిమానాలను పొందిన మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు నందమూరి తారకరామారావుకు కేంద్ర ప్రభుత్వంభారతరత్నపురస్కారాన్ని ఇచ్చిగౌరవించాలని టీడీపీ భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి గుండా భాస్కర్,మండల అధ్యక్షులు బొబ్బల పద్మారెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సామ కృష్ణారెడ్డి, యాదగిరిగుట్ట పార్టీ మండల అధ్యక్షులు మచ్చ నరసింహగౌడ్, ప్రధాన



ఆత్మకూర్ఎంలో..

కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్, నాయకులు బండకింద కృష్ణగౌడ్,రాజాసింగ్,సుంచు పెద్దపోచయ్య పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు అని టీడీపీ మండల అధ్యక్షులు మల్‌రెడ్డి సాంబిరెడ్డి అన్నారు.ఆలేరు మండలకేంద్రంలోని రైల్వేగేట్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్‌రెడ్డి సాంభిరెడ్డి,పట్టణఅధ్యక్షుడు రాచర్ల నర్సింహులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భోగ సంతోష్,జిల్లా నాయకులు వాసాల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

చౌటుప్పల్:చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఢిల్లీ కళమ్మ, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలుయాదవ్, మారగోని అశోక్‌గౌడ్, పాశం రఘుపతి, ముత్యాల పాపిరెడ్డి, తడక కోటేశ్వర్, బోదుల గణేశ్, చిలివేరు రాజు, నూనె వెంకటేశం, అంతటి కృష్ణయ్య, వెంకటేశ్, సాయికిరణ్, శంకరయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జనవరి 19, 2025 | www.navatelangana.com

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-త్రిపురారం

మండల కేంద్రంలో మృతుల కుటుంబాలను శనివారం నిడమానూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మర్ల చంద్ర రెడ్డి పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీటీసీ కూతాటి సాంబయ్య భార్య లక్ష్మమ్మ, , గ్రామపంచాయతీ వాటర్ పంప్ ఆపరేటర్ కొడుదుల సత్తిరెడ్డి, విశాఖ ఇండస్ట్రీస్ వర్కర్ మట్టాడి నవీన్, పోలిశెట్టి సాంబశివరావు అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన మృతుల కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాగార్జున సాగర్ నియోజకవర్గ యూవజన మాజీ అధ్యక్షుడు కసిరెడ్డి నరేష్ ,బసిరెడ్డి జాన్ రెడ్డి , అనుముల శంకర్ రెడ్డి ,బండారు మాణిక్యం ,గోన్నూరు కృష్ణా రెడ్డి ,వలసాని ఎల్లయ్య ,కోడి నాగయ్య ,డాలు భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో జూనియర్ అస్టిస్టెంట్ మృతి

నవతెలంగాణ-మునగాల



మండలకేంద్రంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తాడువాయి గ్రామానికి చెందిన గట్టు ఉపేందర్ (46)మృతి చెందారు. ఎస్ఐ.బి.ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు మఠంపల్లి రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు.తిరుగు ప్రయాణంలో మునగాల మండలకేంద్రంలో అతని బైక్ ముందు వెహికిల్‌ను ఓవర్ టెక్ చేయబోయి ప్రమాదానికి గురయ్యాడు.దీంతో అతని తలకు బలమైన గాయాలయ్యాయి.

చివరిభూములకు అందని ఎస్సారెస్పీ జలాలు

- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-మునగాల



చాలీచాలని ఎస్సారెస్పీ నీటితో రైతులు అవస్థలు పడుతున్నారు.జిల్లా రైతాంగానికి ఎస్సారెస్పీ రెండవ దశ జలాలు అందని పరిస్థితి దాపురించింది.ముఖ్యంగా ఈ యాసంగి సీజన్‌లో కాల్వ చివరి భూములకు చుక్క నీరు చేరలేదు నీరొస్తుందని నమ్మి మెట్ట పంటలను వదిలి వరిసాగుకు మొగ్గు చూపారు.సూర్యాపేట నియోజక వర్గ పరధిలోని ఆత్మకూరు(ఎస్),పెన్‌పహాడ్, కోదాడ నియోజకవర్గంలోని మోతె,మునగాల మండలాల రైతులు సాగునీటికి తిప్పలు పడుతున్నారు.సాగు నీరొస్తుందనే ఆశతో వేలాది మంది రైతులు నవంబరు నెలలోనే నార్లు పోసుకున్నారు.డిసెంబర్ రెండు మూడోవారంలోనే నీరు విడుదల చేస్తారని రైతులు ఎదురుచూశారు.ఎంతకు నీరు విడుదల లేక పోవడంతో అసలు నీరు వస్తాయా లేదా అనుమానాలు రైతులను వెంటాడాయి.ఎట్టకేలకు జనవరి ఒకటి నుంచి మార్చి నెలాఖరు వరకు వారబంది పద్ధతిన నీటిని విడుదల చేస్తామని ప్రకటించారు.వారం విడిచి వారం నీరు వదులుతామని రైతులకు హామీ ఇచ్చా రు.దీంతో ఆలస్యంగానైనా నీటిని విడుదల చేస్తున్నందుకు రైతులు తెగసంబరపడి పోయారు.రైతులకు ఆ సంతోషం కొసదాకా నిలవలేదు.కాల్వకు సరిపడా నీటిని విడుదల చేయని కారణంగా యాసంగి ఆశలు అడియాశలయ్యాయి. 71 డీబీఎం కాల్వకు జనవరి మొదటి వారం నుంచే చివరి మండలాలకు గ్రామాలకు నీరందడం లేదని రైతులు తెలుపుతున్నారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే వేలాది రూపాయలు వెచ్చించి వరి విత్తనాలు చల్లుకున్నారు.మరి కొంత మంది రైతులు బోరుబావుల కింద నాట్లు కూడావేశారు.ఎస్సారెస్పీ నీరు 1241క్యూసెక్కులకే పరిమితం చేయడంతో రైతులకు కష్టాలు మొదలయ్యాయి. 69,70,71, డీబీఎంలకు నామమాత్రం వచ్చే నీరుతూములకు కూడా ఎక్కడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.కాల్వకు నిండుగా నీరొస్తే భూగర్భజలాలు మెరుగుపడేవి.బోరుబావుల కింద సాగు చేసిన వరిపంటల చేతికొచ్చేవి.చెరువులు, కుంటలకు నీరు చేరేది.ప్రస్తుతం నీటిఎద్దడితో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.ఎస్సారెస్పీ నీటి నమ్ముకొని మెట్టపంటలు పండే బంగారం లాంటి భూములను చదును చేశారు.వేలాది రూపాయలు పెట్టి మాగాణి సేద్యం కోసం భూములను అచ్చుకట్టుకు న్నారు.అటు మెట్టపంటల సాగుకు దూరమైనా ఇటు మాగాణి పంటలకు నీరందక రైతులు బావురు మంటున్నారు.డీబీఎంలకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.

ఎస్సారెస్పీ నీరందడం లేదు

జూలకంటి కొండారెడ్డి మాజీ సర్పంచ్ (నర్సింహులగూడెం)

కాల్వ చివరి భూములకు ఎస్సారెస్పీ నీరందడం లేదు.దీంతో మునగాల మండలంలోని నర్సింహుల గూడెం,రేపాల, జగన్నాధపురం, విజయ రాఘవాపురం,గ్రామాల్లోని చెరువులకు చుక్క నీరు రావడం లేదు. చెరువుల కింద వరిపంటలు సాగు చేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మాధవరం చెర్వుకు, నేలమర్రి పొలాలకు కూడా ఈ యాసంగిలో నీరు రావడం లేదు.కాల్వకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి చివరి భూములకు నీరందించాలి.



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. శనివారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం నూతన ఆర్థిక, నయా ఉదారవాద విధానాలను విస్తృతంగా అమలు చేస్తుందన్నారు. కార్పొరేటర్లకు దేశ సంపదను దోచిపెడుతూ అంబానీ, అదానిలకు తొత్తుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలపై భారాలు మోపుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి ప్రజలు బతకలేని దుర్భర స్థితిలోకి నెట్టి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై చర్చించి పలు తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నకిరేకల్ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు చెన్నబోయిన నాగమణి, ఆకుల భాస్కర్, ఒంటెపాక కృష్ణ, సకుంట్ల నరసింహ, బహు రోజు ఇందిరా, జి బుచ్చి రాములు, వి జమదగ్ని పాల్గొన్నారు.



మెడికల్ విద్యార్థులకు ఆర్థిక చేయూత



నవతెలంగాణ-క్లాక్‌టవర్

జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల.శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మెడికల్ సీట్లు సాధించిన అన్నదమ్ములైన చిన్నపాక రాకేష్ ,రితీష్‌లకు కోర్సు పూర్తి అయ్యేవరకు వెల్మినేడుకు చెందిన బీఆర్, ఎన్ఎల్ఎన్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ,నల్గొండ ఎకనామిక్స్ ఫోరమ్ అధ్యక్షులు డా. అక్కెనపల్లి మీనయ్య , అతిథులుగా ఫోరమ్ కార్యదర్శి షేక్ సుల్తానా, విశ్రాంత ఉపన్యాసకులు బైరెడ్డి కృష్ణారెడ్డి , ఫౌండేషన్ ప్రతినిధి నాతి గణేష్ హాజరయ్యారు.. ప్రభుత్వ పాఠశాలలో చదివి, ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడికల్ సీట్లు సాధించిన వీరి తల్లిదండ్రులు చిన్నపాక లక్ష్మీనారాయణ ,మంజుల దంపతుల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బీఆర్, ఎన్ఎల్ఎన్ ఫౌండేషన్ లు సంయుక్తంగా వారికి కోర్సు పూర్తి అయ్యేవరకు ట్యూషన్ , హాస్టల్ ఫీజు అందజేస్తుందని ఫౌండేషన్ ప్రతినిధి గణేష్ పేర్కొన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశంతో వీరిని ఫౌండేషన్ దృష్టికి తెచ్చినానని, వారు వెంటనే స్పందించి ఆర్థిక చేయూతనందించడం అభినందనీయమని డా.అక్కెనపల్లి మీనయ్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రథమంగా నిలిచిన అన్ని గ్రూపుల విద్యార్థినులకు ప్రోత్సాహకంగా ఎన్ఎల్ఎన్ ఫౌండేషన్ నుండి కాలేజ్ బ్యాగ్స్ ను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ సుధారాణి తెలిపారు.. ఈ కార్యక్రమంలో చుక్క సైదులు, పెరికె మధు, వీరమళ్ళ శ్రీనివాస్,బాల్లూరి వెంకన్న దశరథ, చిన్నపాక లక్ష్మీనారాయణ మరియు మంజుల, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా ఐదో మహాసభలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుబి చింతల శివ, లావుడియా రాజు

నవతెలంగాణ-భువనగిరి



జనవరి 31,ఫిబ్రవరి1 తేదీలో పోచంపల్లిలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) యాదాద్రి భువనగిరి జిల్లా ఐదో మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు కోరారు. శనివారం భువనగిరి జిల్లాకేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఐదవ జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.అధ్యాయనం.. పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 1970 ఏర్పడి నాటినుండి నేటి వరకు విద్యారంగా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తూ దేశంలోని అగ్రగామి విద్యార్థి సంఘంగా ఉందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాదభావాలు చూపిస్తూ దేశ విశ్వ విద్యాలయంలో అభ్యుదయ బావాజలంపై దాడులు పెంచుతుందన్నారు.శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను ముద్దుపరిచే విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా ప్రయివేటీకరణను ప్రోత్సహిస్తూ బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందని ద్రాక్షాలాగా చేస్తుందన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లాలో ప్రభుత్వ విద్య పరిరక్షణకై సంక్షేమహాస్టల్ సంరక్షణపై జిల్లా వ్యాప్తంగా 6 రోజులపాటు 600 కిలోమీటర్లు సమరభేరి సైకిల్‌యాత్ర నిర్వహించామన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు విద్యార్థులతో కార్యాలయాన్ని ముట్టడించామన్నారు.ఈ తరుణంలో ఎస్ఎఫ్ఐ ఐదోమహాసభలు పోచంపల్లి వేదికగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాసభలకు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, జిల్లా కమిటీ సభ్యులు భవాని శంకర్, జిల్లా నాయకులు ప్రశాంత్ కిషోర్, మమత, సోనీ, చైతన్యకుమార్‌రెడ్డి, పారిజాత పాల్గొన్నారు.

22న ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

చేయూత పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ మెగా ఉచిత గుండె, కిడ్నీ, ఎముకల వైద్య శిబిరం పట్టణంలో నిర్వహించనున్నారు.ఐఎన్‌టీ యూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు సౌజన్యంతో టౌన్‌హాలులో ఈ శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.హైదరాబాద్ అపోలో ఆసుపత్రి డాక్టర్లు కరుణాకర్ రాపోలు సత్యనారాయణ, కిరణ్‌వర్మ, ఉద్ధ రాజు వైద్య సేవలు అందిస్తారు.అవసరమైన వారికి ఉచితంగా 2డి ఎకోయూరిన్ క్రియాటివ పరీక్షలు ఉంటాయన్నారు.పట్టణ, పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రాజపేట ఎస్సైగా అనిల్‌కుమార్

నవతెలంగాణ-రాజపేట



రాజపేట ఎస్సైగా ఎస్. అనిల్‌కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టనున్నారు.రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు మేడిపల్లి పోలీస్‌స్టేషన్ నుండి రాజపేట ఎస్సైగా శనివారం బదిలీ అయ్యారు.నేడు పదవీ బాధ్యతలు బాధ్యతలు చేపట్టనున్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని చామపూర్ గ్రామంలో ఇటీవల వృద్ధాప్యంతో మరణించిన మహ్మద్ సహేద్‌అలీ కుటుంబసభ్యులను శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎల్లాంల సంజీవరెడ్డి పరామర్శించారు.రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.అదేవిధంగా ఇటీవల మరణించిన గంగపురం గోపయ్య దశదిన కర్మలో పాల్గొని వారి కుటుంబానికి కూడా ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మునగాల

సంగారెడ్డిలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవం తం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. శనివారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నందిగామ సైదులు, రేఖలింగయ్య, మాజీసర్పంచ్, ఉపసర్పంచ్ రావులపెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, గ్రామ శాఖ సభ్యులు కామల్ల ప్రసాద్, ముంతరాములు, అత్తర్ పాషా, మంద శ్రీరాములు, మట్టయ్య, పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్
- పెద్దపర్వతాపూర్‌లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా సమావేశం

నవతెలంగాణ-బొమ్మలరామారం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బీమా పథకాలను బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, టీజీవీబీ బ్యాంక్ మేనేజర్ పి.శిల్ప అన్నారు.శనివారం మండలంలోని పెద్దపర్వతాపూర్ గ్రామ రచ్చబండ వద్ద ఎస్ఎస్‌టీ కీసర సీఎఫ్ఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'జన సురక్ష శాచురేషన్ క్యాంపు' కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వ పథకాలైన సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. 18 ఏండ్ల నుండి 70 సంవత్సరాల వయసు గల బ్యాంకు ఖాతాదారులకు అనుకోని దుర్ఘటన దుర్మరణం, వైకల్యం కలిగినా బీమా పథకాలు వారి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. లైఫ్‌ఇన్సూరెన్స్ అనేది ప్రతి ఒక్కరూ తప్పకుండా తీసుకోవాలని సూచించారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని విధంగా మరణం సంభవించినప్పుడు వారి కుటుంబం ఆర్థికఇబ్బందులకు గురి కావద్దని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో చేరిన వ్యక్తి మరణించిన లేక శాశ్వత వైకల్యం పొందిన రూ.2 లక్షల వరకు పొందవచ్చన్నారు.పాక్షిక అంగవైకల్యానికి రూ.లక్ష బీమా పరిహారం వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఆర్థిక సైబర్‌మోసాల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు.ఆన్‌లైన్ మోసాలు, పెట్టుబడులను ఆకర్షితులు కాకుండా బ్యాంకుల ద్వారా ప్రజలకు అందించే ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం ఆర్‌బీఐ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌టీసీఎఫ్ఎల్ మండల కో ఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్, కౌన్సిలర్లు భానుశ్రీ, ఉమామహేశ్వరి, బ్యాంక్ క్యాషియర్ శ్రీధర్, సిబ్బంది నరేష్,సీఎస్‌పీ రమ్యవీబీకే,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సై కృష్ణమాచారికి సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

1989 బ్యాచ్ చెందిన ఏఎస్ఐ నుండి ఎస్ఐగా పదోన్నతి పొందిన గడగోజు కృష్ణమాచారికి నకిరేకల్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ, కార్పెంటర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఎస్సై కృష్ణమాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మోపూరి చంద్రమౌళి, సభ్యులు సంకోజు నారాయణ ,సిద్దోజు బిక్షమాచారి ,తాటికొండ లక్ష్మయ్య ,గడగోజు నరసింహచారి, ధనుంజయ్య, వెంకటాచారి ,విశ్వజ్ఞాచారి, నరసింహ చారి, కృష్ణమాచారి, మదనాచారి, సత్యనారాయణ, సతీష్, వాసు, బ్రహ్మచారి పాల్గొన్నారు.



గోలి భద్రమ్మ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

కేతపల్లి మండలం గుడివాడ గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ వార్డు సభ్యుడు గోలి సీతయ్య మాతృమూర్తి గోలి భద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ లింగయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు జగన్నాథం, మాజీ సర్పంచ్ చిత్తలూరి వెంకటయ్య, సత్తయ్య, నరసింహ, భాస్కర్, ఆలకుంట్ల సైదులు, ఆలకుంట్ల నరసింహ, గోలి ఎల్లయ్య చెవ్వని రమేష్, గోలి వెంకన్న, వేములకొండ వెంకన్న, గోలి చంద్రశేఖర్ ఉన్నారు.



మల్లాపురం గ్రామ యువత శ్రమదానం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శనివారం, తాము చదువుకున్న పాఠశాలలో పరిసరాలను, మట్టి కుప్పలను చదును చేసి, శుభ్రం చేశారు.తాము చదువుకున్న పాఠశాలలో స్వచ్ఛందంగా శ్రమదానం చేయడాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వల రాములు గ్రామ యువకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్ముందు మీయొక్క సహకారం ఇలాగే ఉండాలన్నారు. గ్రామాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి మీలాంటి యువకులు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువకులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో ఆరోగ్యం మెరుగుదల

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



క్రీడల తో ఆరోగ్యం మెరుగుపడుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో నిర్వహించిన సంస్థాన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దంగుల నరసింహ మండల నాయకులు ఉప్పల లింగస్వామి సమకూర్చిన బహుమతులను శనివారం ఆయన విజేతలకు అందజేశారు. మొదటి బహుమతిని పుట్టపాక యువకులు గెల పండగ ద్వితీయ బహుమతిని పోలీస్ వారియర్స్ గెలుచుకున్నారు.అండర్ 16 క్రికెట్ టోర్నమెంట్స్‌లో పుట్టపాక బాలురు మొదటి బహుమతి గెల పండగ ద్వితీయ బహుమతిని గుడిమల్కాపురం బాలురు గెలుపొందారు.బహుమతుల ప్రదానోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. క్రీడలపై యువత మరింత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు.రాష్ట్రస్థాయి క్రీడలకు మునుగోడు వేదికవాలన్నారు. విజేతలను అభినందించారు.మండలకేంద్రంలో క్రీడామైదానం కోసం 5 ఎకరాల భూమిని కేటాయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు ఎక్కడ జంగారెడ్డి, దోడ యాదిరెడ్డి, మాజీ ఎంపీపీలు బుజ్జి,ఉమాదేవి, మాజీ జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి, నాయకులు ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగస్వామి,దోనూరు జైపాల రెడ్డి,జక్కలి ఐలయ్య, వంగూరి సత్తయ్య, బిక్షపతి నాయక్ ఉప్పల నాగరాజు,కొండ శ్రీకాంత్, విడం సాయి లతోపాటు వారి బృందం పాల్గొన్నారు.

పేద బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

నవతెలంగాణ-కోదాడటౌన్

తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి మున్సిపాలిటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎర్నేని బాబు, డాక్టర్ సుబ్బారావు, జనపనేని కృష్ణ, వేమూరి సుధాకర్, కొల్లు వెంకటేశ్వరరావు, గౌని శ్రీనివాస్, గద్దె మురళి, చింతల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు అమలు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో ప్రతి ఒక్కటి ఎలాంటి షరతులు లేకుండా వర్తింపజేయాలని మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హుజూర్‌నగర్ హండల పరిధిలోని శ్రీనివాసాపురం శాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 26న అమలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు సిద్ధం చేసిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉపాధిహామీ పథకంలో సంవత్సరానికి 20 రోజులు పని చేసిన వారికి ఈ పథకం వర్తిస్తుందని ప్రకటించడం సరికాదన్నారు.అ ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ళ వెంకటచంద్ర, శాఖ కార్యదర్శి మాదూరి నర్సింహాచారి, శాఖ సభ్యులు తంగేళ్ల గోపరాజు, శాఖమూరి శేషగిరిరావు, కట్ట కృష్ణారావు, పారుపల్లి శ్రీనివాస్, పచ్చిపాల లక్ష్మయ్య, బిందు, వెంకటేశ్వర్లు, స్వామి పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం జనవరి 19, 2025 www.navatelangana.com

ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆహ్వానం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబన్ సాహెబ్ గూడెంలో ముత్యాలమ్మ తల్లి గుడి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఫిబ్రవరి 1 నుండి 3 తేదీ వరకు జరిగే విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ను ముత్యాలమ్మ గుడి సభ్యులు కలిసి ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో ముత్యాలమ్మ గుడి సభ్యులు చింతల శ్రీనివాస్ యాదవ్, భూపతి వెంకటనరసయ్య, సింగం వెంకన్న, వరికుప్పల యాదగిరి, భూపతి సైదులు, తాడూరి ముత్తయ్య, వరికుప్పల రాములు, నారా నరసింహ, జాలాజు యాదయ్య, జాలాజు శ్రీనివాస్, భూపతి నరసింహ, చౌగోని వీరస్వామి, భూపతి వీరయ్య ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపక పోస్టుకు దరఖాస్తుకు ఆహ్వానం

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఒక ఇంగ్లీష్ అతిథి అధ్యాపక పోస్టు ఖాళీగా ఉందని, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్ ఖానం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోస్టుకు గాను సంబంధిత సబ్జెక్టు పిజీలో జనరల్, బి.సి అభ్యర్థులు 55 శాతం మార్కులు, ఎస్సీ,ఎస్టీలు అయితే 50శాతం మార్కులు ఉన్నవారు అర్హులన్నారు. ఎంపిక లో నెట్, సెట్ పీహెచ్డీలతో పాటు బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు ఈ నెల 21 సాయంత్రం మూడు గంటలలోపు రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు.ఇంటర్వ్యూ తేదీని దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు అనంతరం తెలియజేస్తామని తెలిపారు.

తనువు చాలించినా హృదయం సజీవం

- ప్రాణం వీడినా 8 మందికి ప్రాణదాత గా నిలిచాడు
- శోకసంద్రంలో కుటుంబసభ్యులు
- సబ్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టిన గ్రామస్తులు బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్



నవతెలంగాణ-మోటకొండూరు

ప్రాణం వీడినా తన 8 అవయవాలను పంచి ప్రాణదాతగా నిలిచాడు మండలకేంద్రానికి చెందిన మల్ల నవీన్ (34). తనకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. రోజులాగే ఈ నెల 9 వ తేదీన తన వ్యవసాయ క్షేత్రానికి తన పెద్ద కుమారుణ్ణి వెంట పెట్టుకొని రాయికుంటపల్లి నుండి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో విద్యుత్ స్తంభాలలోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా మలుపులు తిరుగుతున్న క్రమంలో బైక్ పై వస్తున్న నవీన్ ట్రాక్టర్ ను తప్పించబోయి ప్రమాదవశాత్తు స్తంభాలు తలకు బలంగా తాకడంతో అక్కడికక్కడే నేలపై పడిపోగా కుమారుడు ఎగిరి చెట్ల పొదల్లో పడిపోయాడు.తనకూ తలకు బలంగానే దెబ్బ తగిలింది. వెంఠనే గాయపడిన వ్యక్తులను



హైదారాబాద్ కామినేని హాస్పటల్‌లో చేర్చారు. చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం వైద్యులు బ్రెయిన్ డెడ్ కారణంగా మృతి చెందినట్లుగా తెలిపారు అదృష్టవ శాత్తూ బాలుడికి ప్రమాదం తప్పింది.మరణించిన వెంటనే తన అవయవాలను తన గుండెను వేరే వ్యక్తికి ఇవ్వగా 8 అవయవాలను దానం చేశారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన

కుటుంబ సభ్యులు ఆర్తనాదాలతో శోకసంద్రంలో మునిగిపోయారు బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని గ్రామస్తులు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు.సంబంధిత కాంట్రాక్టర్ అధికారులు తగు న్యాయం చేయాలని సబ్‌స్టేషన్‌లోనికి చొచ్చుకెళ్ళే ప్రయత్నం చేశారు.మృత దేహాన్ని అక్కడే అంబులెన్స్‌లో ఉంచి భీష్మించుకూర్చున్నారు.న్యాయం చేయాలని దాదాపు 4 గంటలు రోడ్డుపైనే బైటాయించడంతో ఎస్సై పాండు ,సీఐ కొండల్‌రావు ఎంత సర్ది చెప్పినా వినకపోవడంతో ఏసీపీ రమేష్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని జోక్యం చేసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.నవీన్ 20 వ యేటనే తన తండ్రి ప్రమాదవశాత్తు మరణించాడు.ఇప్పుడు వారి కుటుంబానికి ఎవరూ పెద్ద దిక్కు లేకపోవడంతో వచ్చిన వారందరూ చిన్నపిల్లలను చూసి కంటతడి పెట్టారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25 , 26 ,27,28వ తేదీలలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల సందర్భంగా నిర్వహిస్తున్న ప్రజా ప్రదర్శన బహిరంగ సభ పోస్టర్లను మండల పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతుందన్నారు.రాష్ట్ర 4 వ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో 25,26,27,28వ తేదీలలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభలను ప్రజలందరూ ఆదరించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నాటినుండి, నేటి వరకు పార్టీ రాష్ట్ర బలోపేతం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలిచిందని పేర్కొన్నారు. గత పదేండ్ల బీజేపీ పాలనలో దేశంలో అనేక వైషమ్యాలు సృష్టించిందని చెప్పారు.దేశ ప్రజల్లో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు, లౌకిక విధానం, ఫెడరల్ స్ఫూర్తిని నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చి, మనువాదాన్ని బలవంతంగా రుద్దాలనే ప్రయత్నం బీజేపీ దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శ వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌలు, నల్లమాస తులసయ్యపిక్క గణేష్, దాసి శంకర్, మండల కమిటి సభ్యులు సంగిరాజు, మిట్ట శంకరయ్య, అందేఅంజయ్య, చౌడబోయినయాదగిరి, కేతావత్‌లక్ష్మి, జాలపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పూర్తి చేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



76వ గణతంత్ర వేడుకలను ఘనంగా. నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం ఐడీఓసీ ప్రదాన సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 76వ గణతంత్ర వేడుకలను స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించేందుకు అధికారులు ముందు ప్రణాళికలు రూపొందించుకొని సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అధికారులకు, సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు ఇచ్చుటకు గాను సంబంధిత శాఖాధిపతులు తమ సిబ్బంది పేర్లను 21తేది కల్లా పంపించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న 6 గ్యారంటీ పథకాల ప్రచారంపై శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, మున్సిపల్ శాఖ త్రాగునీరు, శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ పి జనార్దన్ రేడ్డి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

త్రిబుల్‌ఆర్ బాధిత రైతు మృతి

నవతెలంగాణ-వలిగొండరూరల్



త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోతున్నామని మనస్తాపంతో రైతు మృతి చెందిన ఘటన మండలంలోని వర్కట్‌పల్లిలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రభుత్వం నిర్మించనున్న త్రిబుల్‌ఆర్ రోడ్డు నిర్మాణంలో మండలంలోని వర్కట్‌పల్లికి చెందిన నాగవెల్లి చిన లక్ష్మయ్య (75) తనకున్న నాలుగెకరాల వ్యవసాయ భూమిలో 1.30 ఎకరాల భూమి కోల్పోతున్నామని, మా కుటుంబం ఆ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని కలెక్టర్‌కు విన్నవించుకున్నా పరిష్కారం చేయలేదని మనస్తాపానికి గురయ్యాడు.ఇటీవల మనస్తాపంతో అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో ఒక కాలు విషంగా మారిందని వైద్యులు గత నెలలో కాలు తీసివేశారు.20 రోజులుగా మంచాన పడ్డ లక్ష్మయ్య శనివారం మృతిచెందాడు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సీపీఐ(ఎం) నిరంతరం కృషి చేస్తుందని ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు జూకంటిపౌల్ చెప్పారు.ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామశాఖ సమావేశం శుక్రవారం రాత్రి పార్టీ సభ్యులు, గ్యార అండాలు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా జూకంటి పౌల్ మాట్లాడుతూ గ్రామంలోని పార్టీ సభ్యత్వాని పెంచాలని సూచించారు.జనవరి మాసంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని,కొత్తగా ప్రజాసంఘాలు నిర్మించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్ని అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి గ్రామంలోని నిరుపేదలకు ఇండ్లు, రేషన్ కార్డు సౌకర్యాలు కల్పించాలన్నారు. నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులైన వారికి పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మిట్ట శంకరయ్య,మేకల బాలరాజు,శాఖ సహాయ కార్యదర్శి చెక్కిళ్ల ఉపేంద్ర,రమణమ్మ,కోల సదానందం,బింగి చంద్రయ్య,గుగులోతు రమేష్, ఎండి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...తిరుమలగిరిలోని అంబేద్కర్ నగర్ కాలనీ చెందిన బోడ నరసయ్య (47) తన మోటార్ సైకిల్ పై వెలిశాల ఎక్స్ రోడ్డు దగ్గర గల రైస్ మిల్లు వద్ద నుండి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో తొర్రూరు రోడ్డులో జీబీ తండా సమీపంలో గల దుర్గమ్మ గుడి దగ్గరకు వచ్చేసరికి, అదే సమయంలో తొర్రూర్ వైపు వెళుతున్న కారు బైక్‌కి ఎదురుగా గుద్దటంతో నరసయ్యకు తలకు, కాళ్లకు, చేతులకు గాయాలు కావడంతో వెంటనే సూర్యాపేట ఆసుపత్రి తీసుకువెళ్లి అక్కడి నుండి ఎల్బీనగర్ దగ్గర ఉన్న కామినేని ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకువెళ్లగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అతని భార్య బోడ కల్పన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సురేష్ తెలిపారు.



శ్మశానవాటిక కోసం స్థల పరిశీలన

నవతెలంగాణ-చింతలపాలెం

మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆర్డీవో శ్రీనివాసులు శ్మశావాటిక కొరకు ఏర్పాటు చేసిన స్థలాన్ని శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంలో దళితులకు శ్మశానవాటిక కొరకు స్థలాన్ని పరిశీలించామన్నారు.దళితులకు శ్మశానవాటిక ఏర్పాటు చేయించిన మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి దళితసోదరుల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు ఉస్తేల నారాయణరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలచంద్రుడు,సీపీఐనాయకులు వీరబాబు, కాంగ్రెస్ యూత్ మండల నాయకులు సురేందర్, రాజు, యేసు,ప్రభాకర్, రామారావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

20న గీత కార్మికుల ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఈనెల 20వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 10 గంటలకు జరుగు కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కొరకు జరుగు, ధర్నాను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్ కల్లుగీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఆలేరు మండల కేంద్రంలో శనివారం సంఘం సమావేశం మండలకార్యదర్శి మిట్ట శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పెండింగులో ఉన్న కల్లుగీత కార్మికుల ఎక్స్‌గ్రేషియాలకు నిధులు విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏడు కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలంటే డిమాండ్ చేశారు.17వేల మంది గీత కార్మికులకు వెంటనే సేఫ్టీ మోకులను ఓకే విడతగా పంపిణీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షులు సూదగాని సత్య రాజయ్యగౌడ్,మండల నాయకులు నల్లమాస తులసయ్యగౌడ్,బొమ్మకంటి లక్ష్మి నారాయణగౌడ్, బండిహరి, బండివిజయ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్దిదారులందరికీ రేషన్ కార్డులివ్వాలి



బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయి బాబా

నవతెలంగాణ-తుంగతుర్తి

అర్హులైన లబ్ధిదారులందరికీ పార్టీలకతీతంగా రేషన్ కార్డులు అందజేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శనివారం స్థానిక తాహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా దరఖాస్తు చేసిన అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలతో సంబంధం లేకుండా రేషన్ కార్డు అందేలా చర్య తీసుకోవాలని కోరారు. కొన్ని గ్రామాలలో కొన్ని ఇండ్లను వదిలేసి కొద్దిమందిని మాత్రమే పరిశీలించడం జరుగుతుందని పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, పూసపల్లి శ్రీనివాస్, ఎస్కే రఫిక్ భాష, బొంకురి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా న్యాయ సేవా యూనిట్ సభ్యుల నియామకం

నవతెలంగాణ-హుజూర్‌నగర్





సూర్యాపేట జిల్లాస్థాయిలో మానసిక వికలాంగులైన మైనర్ బాలబాలికల హక్కుల పరిరక్షణ కొరకు వేరువేరుగా రెండు జిల్లాస్థాయి న్యాయ సేవ యూనిట్ లను నియమిస్తూ సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సింగిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి అధ్యక్షతన పనిచేయనున్న ఈ రెండు యూనిట్లలో హుజూర్‌నగర్ న్యాయస్థానాల నుండి స్థానిక న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు లను మరియు పారా లీగల్ వాలంటీర్లు ఖాసీం, అమల, లక్ష్మయ్య, సాయమ్మలను నియమిస్తూ ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. వీరు మైనర్ బాల బాలికల మరియు మానసిక వికలాంగుల బాల బాలికల హక్కుల పరిరక్షణ కొరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు చేయాల్సి ఉంటుంది.కాగా వీరి నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

'ప్రజల్లో కనుమరుగైన పార్టీలు జేఏసీ పేరుతో మోసం'

నవతెలంగాణ-రాజపేట



రైతులను, ప్రజలను మోసం చేసేందుకు జేఏసీ పేరుతో కొన్ని పార్టీలు మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని సిగ్గుచేటని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు నమిల మహేందర్‌గౌడ్ ఆరోపించారు. శనివారం రాజపేట అతిథి గృహంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మూడు నెలల కింద రాజపేట మండలానికి కుడివైపు సాగునీరు బీర్ల ఐలయ్య అందించగా, ఎడమవైపు మరో 11 గ్రామాలకు సాంకేతిక కారణాలవల్ల జాప్యం జరిగిందన్నారు.గతంలో ఎన్నికల ముందు హామీ ఇచ్చిన నాయకులు హామీలను విస్మరించారని, అదే పార్టీలకు చెందిన వారు జేఏసీగా ఏర్పడి రిలే దీక్షలు చేపట్టడం రైతులను తప్పుదోవ పట్టించడమేనన్నారు.ఇటీవల జాల గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజలను ద్దేశించి మాట్లాడుతూ మార్చిలోగా రాజపేట మండలానికి సాగునీరు అందిస్తానని ఇచ్చిన హామీని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాజపేట మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

వీఓఏల మండల అధ్యక్షురాలిగా అజిత

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండల కేంద్రంలో ని మార్కెట్ యార్డులో విఓఏల మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షురాలుగా ఉయ్యాల అజిత ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడుగా ఆంగోత్ రూప్లా, ప్రధాన కార్యదర్శిగా జటావత్ నాగేశ్వరరావు, కోశాధికారిగా రమావత్ కరుణ, సహాయ కార్యదర్శిగా వంగూరి జ్యోతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు ఉయ్యాల అజిత మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన మండల వివో ఏ లకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రామావత్ బాలకృష్ణ, వివో ఏలు ఆంగోత్ మీక్య నాయక్,రమేష్ నాయక్ ,లాలునాయక్, కృష్ణా నాయక్ ,సైదానాయక్ యాదగిరి ,కోటమ్మ ,ధనమ్మ కవిత , ఈశ్వరమ్మ , రవినయక్ ,రామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చిట్యాల

దినచర్యను రాసుకోవడంలో ప్రతి ఒక్కరు జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని అది ముఖ్యంగా ఉపాధ్యాయులు ప్రతిరోజు బోధించే పాఠ్యాంశాలను ముందుగా రాసుకుని బోధిస్తే ఫలప్రదంగా ఉంటుందని మండల విద్యాధికారి పి సైదానాయక్ అన్నారు. చిట్యాలలోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద శనివారం పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా బోధిస్తే విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించవచ్చు అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా చిట్యాల మండల శాఖ అధ్యక్షులు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డైరీని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎ. వెంకటరెడ్డి బి.లుకేందర్‌రెడ్డి, వెంకట నరసింహచారి, జి మాధవి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఏ సత్తయ్య వి నాగరాజు, రాష్ట్ర, జిల్లా మండల కార్యవర్గ సభ్యులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి



బీజేపీ మున్సిపాలిటీ శాఖ అధ్యక్షునిగా మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన మేకల శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి నామోజు నాగురావులు శ్రీనివాసరెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన రాష్ట్ర బీజేపీ నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు, బొబ్బ భాగ్యరెడ్డి, కడియం రామచంద్రయ్య, కాప రవికుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తనమీద ఉంచిన నమ్మకానికి భారతీయ జనతా పార్టీని ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఇంటి నిర్మాణానికి రూ.15వేల సాయం

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని దళితవాడలో సిరిపంగ బాలనర్సమ్మ ఇంటి నిర్మాణం కోసం శనివారం గౌటేలక్ష్మణ్ రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్లా శ్రీనివాస్, రాంగళ్ శ్రీనివాస్, కోయ కనకయ్య, పెద్దోళ్ల ప్రభాకర్, కర్ణాకర్, కోయరాజు, సగ్గు లక్ష్మణ్, కోయ మధు, కోయ జాన్, కాలనీవాసులు పాల్గొన్నారు.గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం శుక్రవారంరాత్రి కోదాడ ప్రయివేటు వైద్యశాలకు తరలించారు.పరిస్థితి విషమించడంతో శనివారం ఆయన మృతి చెందారు.భార్య సృజన పిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వానరుడికి అంత్యక్రియలు నిర్వహించిన యువకులు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రమైన గరిడేపల్లిలో శనివారం సాయంత్రం ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలో లారీ ఢీకొని కోతి మృతి చెందింది.మృతి చెందిన వానరుడిని చూసిన కొంతమంది యువకులు మేళతాళాలతో ఊరేగించి అంత్యక్రియలు నిర్వహించారు.వానరుడు చనిపోవడం చూసిన కొంతమంది గరిడేపల్లిలోని గుండాల మిట్ట ప్రాంతానికి చెందిన కొంతమంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించడం అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కొలిపాక మహేష్, సొంటి గోపి, షేక్ సాదిక్, రెబ్బ శివ, రావుల గోపి, అనంతు గోపి తదితరులు పాల్గొన్నారు.